అయ్యప్ప మహా పడిపూజ

మహాపడిపూజకు హాజరైన ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

బొమ్మలరామారం, డిసెంబర్ 3 : మండలం కేంద్రానికి చెందిన గురుస్వామి బండి రాజు గౌడ్ ఆధ్వర్యంలో రంగాపూర్ గ్రామంలోని ఓం శివ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కల్లూరి రాంచందర్‌రెడ్డి, సూధగాని హరిశంకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోలగాని వెంకటేశ్ గౌడ్, కుషంగల సత్యనారాయణ, సత్తిరెడ్డి, మల్లేశ్, వెంకటేశ్, భరత్, పాపిరెడ్డి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : జడ్పీ సీఈఓ

మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ శోభారాణి

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 3 : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జడ్పీసీఈఓ శోభారాణి అన్నారు. మండలంలోని బొల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఆశ కార్యకర్తల సమావేశంలో ఆమె హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, డాక్టర్ యామిని శృతి, ఆరోగ్య సిబ్బంది తదితరులున్నారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు పార్థసారథి

పార్థసారథిని సన్మానిస్తున్న హెచ్ఎం మంజుల, ఉపాధ్యాయులు

ఆలేరు టౌన్, డిసెంబర్ 3 : జాతీయ స్థాయి హాకీ క్రీడా పోటీలకు పట్టణంలోని జడ్పీహెచ్ఎస్‌లో చదువుతున్న శనిగరం పార్థసారథి ఎంపిక య్యాడు. ఇటీవల హుజూరాబాద్‌లో జరిగిన 68వ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ హాకీ క్రీడల్లో అండర్-14 విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి పార్థసారథి ఎంపికయ్యాడు. జనవరి 1 నుంచి 7 వరకు మధ్యప్రదేశ్‌లో జరిగే అఖిల భారత పాఠశాలల సమైక్య క్రీడా పోటీల్లో రాష్ట్రం నుంచి పార్థసారథి ప్రాతినిధ్యం వహిస్తాడు. ఈ సందర్భంగా మంగళవారం హెచ్ఎం దాసరి మంజుల విద్యార్థిని సన్మానించి మాట్లాడారు. ఆలేరు ఆణిముత్యం పార్థసారథి అని, జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబర్చి జిల్లాకు పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పీడీ పూల నాగయ్య, జోసెఫ్, మధు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ రాష్ట్ర స్థాయి క్రీడాకారుల ఎంపిక

బొమ్మలరామారం : పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అండర్-17 బాల బాలికలకు రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడాపోటీల్లో పాల్గొనడానికి గాను మండలంలోని జలాల్‌పూర్ జడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం క్రీడాకారులను ఎంపిక చేశారు. హెచ్ఎం తడక రాజు, పీఈటీలు వీరేశం, నాగిరెడ్డి, పీఈటీలు మధు, నరసింహ, పృథ్వి, తరుణ్, అజయ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఆశవర్కర్ల ధర్నా

మునిపంపుల వైద్యాధికారికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రామన్నపేట, డిసెంబర్ 3 : సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆశ వర్కర్లు మునిపంపుల పీహెచ్ఎసీ ఎదుట మంగళవారం ధర్నా చేశారు. అనంతరం మండల వైద్యాధికారి అశ్విన్‌కుమార్ వినతిపత్రం అందించి మాట్లాడారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశ వర్కర్ల వేతనంపై ప్రభుత్వం జీఓ జారీ చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 4వ తేదీన కలెక్టర్ ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ గొరిగే సోములు, జిల్లాకమిటి సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, ఆశ వర్కర్లు మేడి అనిత, నకిరేకంటి సుమలత, జానకి, మామిండ్ల లక్ష్మి, శృతి, రేణుక, పారిజాత పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఆర్థిక సాయం

సుద్దాలలో మృతుడి కుంటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గుండాల, డిసెంబర్ 3 : మండలంలోని సుద్దాల గ్రామంలో ఇటీవల మరణించిన కోల సోమన్న, కడమంచి అంజయ్య కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ సహకారంతో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి మంగళవారం ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా పాండరి మాట్లాడుతూ నిరుపేదలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మిర్యాల అయిలయ్య, ఎగమాటి సాగర్‌రెడ్డి, యమగాని రాములు, మిర్యాల కుమార్, గడ్డమీది పరుషరాములు, కాసం నగేశ్, సత్యనారాయణ, నరసింహ, వెంకటేశ్, దయాకర్‌రెడ్డి, దశరథ, సంజీవ, రాజు, సత్తయ్య పాల్గొన్నారు.

కొండచిలువను పట్టించాలని వినతి

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 3 : పట్టణంలో పెద్ద చెరువు పరిసర ప్రాంతాల్లో కొండచిలువ సంచరిస్తుందని, పామును పట్టించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ పదో వార్డు ప్రజలు మంగళవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్‌కు వినతి పత్రం అందించారు. పదో వార్డులో కంచరి గోవిందమ్మ, పుప్పాల నరసింహ ఇంటి పరిసరాల్లో భారీ కొండచిలువ సంచరిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సుధీర్, మహేందర్, శ్రీకాంత్, శివ, నిఖిల్ ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో ఆర్థికాభివృద్ధి : ఖాజా మోయినుద్దీన్

ఆయిల్‌పామ్ సాగును పరిశీలిస్తున్న ఖాజా మోయినుద్దీన్

వలిగొండ, డిసెంబర్ 3 : రైతులు ఆర్థికాభివృద్ధి సాధించడానికి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని రాష్ట్ర అయిల్ ఫెడ్ కార్పొరేషన్ జిల్లా ఇన్‌చార్జి ఖాజా మోయినుద్దీన్ అన్నారు. మండలంలోని దుప్పెల్లి గ్రామంలో రైతు చెరుకు కేశవగోపాల్ సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ సాగును మంగళవారం పరిశీలించి మాట్లాడారు. ఈ మొక్కలు నాటిన 4వ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుందన్నారు. అంతర పంటగా కేశం గోపాల్ బొప్పాయి పంటను సాగు చేస్తూ ఎకరానికి సుమారు రూ.50 వేలు లబ్ధి పొందడాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. డీసీఓ ప్రవీణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

ఫర్టిలైజర్ దుకాణంలో స్టాక్‌ను పరిశీలిస్తున్న ఆలేరు ఏడీఏ పద్మావతి

గుండాల, డిసెంబర్ 3 : మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను ఆలేరు ఏడీఏ పద్మావతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లను చెక్ చేసి, ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకు ముందు వస్తాకొండూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆమె వెంట ఏఓ సుజాత, ఏఈఓలు క్రాంతికుమార్, రాంసింగ్, శ్వేత, ప్రసన్న, ఆకాంక్ష ఉన్నారు.

శ్రీకాంతాచారి త్యాగం వెలకట్టలేనిది

- ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

మోత్కూరు : పొడిచేడులో శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ వీర్ల అయిలయ్య, కాసోజు శంకరమ్మ తదితరులు

మోత్కూరు : మండలంలోని పొడిచేడులో శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళలర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బొమ్మలరామారం, డిసెంబర్ 3 : మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి చేసిన ప్రాణత్యాగం వెలకట్టలేనిదని ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సూధగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ, మండల నాయకులు సత్తిరెడ్డి, బొనంకూర మల్లేశం, మోటే వెంకటేశం, జూపల్లి భరత్, కట్ట శ్రీకాంత్ గౌడ్, కట్ట ప్రవీణ్, భానుప్రకాశ్ పాల్గొన్నారు.

శ్రీకాంతాచారి బలిదానం గొప్పది : ప్రభుత్వ విప్ బీర్ల

మోత్కూరు : శ్రీకాంతాచారి ఆత్మబలిదానం చాలా గొప్పదని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని పొడిచేడులో ఆయన విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మండలాధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

వలిగొండ : శ్రీకాంతాచారి ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట : తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారికి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మౌనం పాటించారు. పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య మాట్లాడుతూ శ్రీకాంతాచారి ఆశయాలు కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ఆయన పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు.

వలిగొండ : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్, పనుమటి మమతానరేందర్‌రెడ్డి, డేగల పాండు, జానీ అఫ్రోజ్, పబ్బు స్వామి, కళ్లెం మారయ్య, మల్లారెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఫోరం మండలాధ్యక్షుడు గట్టు సుధాకర్, నాయకులు ఎండీ ఖలీల్, యాకుబ్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మల్లం అనిత, గోశిక జగన్, సిలువేరు శ్రీశైలం, బొమ్మిడి సత్తిరెడ్డి, సిలువేరు కృష్ణ, ఎండీ ఎజాజ్, కొయిగూర బాబు పాల్గొన్నారు.

నా బిడ్డ త్యాగంతోనే సామేల్‌కు గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా అవకాశం : శంకరమ్మ

మోత్కూరు, డిసెంబర్ 3 : నా బిడ్డ త్యాగంతో ఏర్పడ్డ రాష్ట్రంలో అప్పటి సీఎం కేసీఆర్ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా అవకాశం ఇచ్చారని శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ అన్నారు. పొడిచేడులో ఆమె శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు. ఈ సభకు ఎమ్మెల్యే సామేల్‌ను ఆహ్వానించినా రాలేదని అసహనం వ్యక్తం చేశారు. తన కుమారుడు మరణిస్తే ఎంత ఏడ్చానో .. స్థానిక ఎమ్మెల్యే సామేల్ సభకు రాకుండా తనను అవమానించడంతో అంతకన్నా ఎక్కువగా బాధ పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సామేల్ అన్న! నీ సీటుకేమైనా నేను అడ్డొచ్చానా? ఎవరి మాటలు పట్టుకొని సభకు రాలేదని నిలదీశారు. ఏ ఒక్క వర్గం కోసం కాకుండా, అందరిని కలుపుకొని పోయి పని చేయాలని సూచించారు.

మోత్కూరు : పొడిచేడులో శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

బీఆర్ఎస్ పాలనలో విరివిగా రుణాలు

- డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

రాజాపేట, డిసెంబర్ 3 : స్థానిక ప్రజలకు దూరభారం తగ్గించడానికి మండల కేంద్రానికి కేంద్ర సహకార బ్యాంక్ నూతన బ్రాంచ్ తన హయాంలోనే మంజూరు చేశామని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు బిడ్డల విదేశీ చదువుల కోసం రూ.35 లక్షల వరకు విద్యా రుణాలు అందించినట్లు తెలిపారు. రైతాంగానికి అనేక రకాల రుణాలు అందించినట్లు గుర్తు చేశారు. బ్యాంకు సేవలను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాకళ్ల ఉపేందర్, నాయకులు సందిల భాస్కర్ గౌడ్, గుర్రం నరసింహులు, బిళ్లకుదురు రాజు, ప్రభాకర్ రెడ్డి, గోపిరెడ్డి, బెడిదే వీరేశం, ఎర్రగోకుల జస్వంత్, రెడ్డబోయిన రాజు ఉన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

విజయోత్సవాలు ఎందుకో చెప్పాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటయ్య

యాదగిరిగుట్ట, డిసెంబర్ 3 : బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో యాదగిరిగుట్టకు మంజూరైన వైద్య కళాశాల మాయం చేసినందుకా..? గుట్ట దేవస్థానానికి ఒక్క రూపాయి కూడా కేటాయించనందుకా? విజయోత్సవ ర్యాలీలు ఎందుకు చేపడుతున్నారో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్పష్టతనివ్వాని పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రెండుసార్లు గుట్టకు వచ్చిన సీఎం రేవంత్ ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా వెళ్లడం దేవస్థానం పట్ల ఆయనకున్న నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందన్నారు. వైద్య కళాశాలను గుట్టలో కాకుండా భువనగిరి మండలంలోని పగిడిపల్లిలో ఏర్పాటు చేయడంపై అనుమానాలు వస్తున్నాయన్నారు. జరిగిన అభివృద్ధి అంతా గత ప్రభుత్వ పాలనలోనే జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అబద్ధాలు చెప్తూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఏడాది అవుతున్నా ఎమ్మెల్యే అయిలయ్య వైద్యకళాశాల శాశ్వత భవనానికి స్థలాన్ని గుర్తించలేదని మండి పడ్డారు. కళాశాల ఏర్పాటుకు గతంలోనే వైటీడీఏ 20 ఎకరాల భూమిని కేటాయించినా.. ఎందుకో ఎమ్మెల్యే మాత్రం వైద్య కళాశాల యాదగిరిగుట్టలో ఏర్పాటుకు సుముఖత చూపడం లేదన్నారు. వెంటనే వైద్యకళాశాల శాశ్వత భవనానికి శంకుస్థాపన చేసి చిత్తశుద్ధిని నిరూపించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ఇప్పటి వరకు ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, యువజన విభాగం పట్టణాధ్యక్షుడు ముక్కర్ల సతీశ్, నాయకులు ఆరె శ్రీధర్, అశోక్, అంకం నర్సింహ, పేరబోయిన సత్యనారాయణ, ఎండీ యాఖూబ్, బండి వాసు, దండబోయిన వీరేశం, వాసం రమేశ్, కోన్యాల నర్సింహారెడ్డి, క్రాంతి, పయ్యావుల శ్రీను, బండి రామస్వామి, నజీన్, యూసుఫ్ పాల్గొన్నారు.

పేకాడుతున్న 8మంది అరెస్ట్

అడ్డగూడూరు, డిసెంబర్ 3 : పేకాడుతున్న 8మందిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఓ ఇంట్లో పేకాడుతున్నారని పక్కా సమాచారం రావడంతో దాడులు జరిపి రూ.2500 నగదు, ఏడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

డీసీసీబీ బ్రాంచ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

రాజాపేట, డిసెంబర్ 3 : డీసీసీబీ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. రాజాపేటలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నూతన బ్రాంచ్‌ను మంగళవారం చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి లతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, డైరెక్టర్లు గుడిపాటి సైదులు, పాశం సంపత్‌రెడ్డి గారు, అందెం లింగం యాదవ్, మొగిలిపాక రామచంద్రయ్య పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్, డిసెంబర్ 3 : చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. పట్టణంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో చేనేత, జౌళీశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, చేనేత జౌళీశాఖ ఆర్‌డీడీ పద్మ, ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, మాజీ డీసీసీబీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం పట్టణంలో ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ర్యాలీలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, అదనపు కలెక్టర్ గంగాధర్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్‌నాయక్, ఎంఈఓ ప్రభాకర్, మండల వైద్యాధికారిణి డాక్టర్ శ్రీవాణి, ఏఓ శైలజ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్మికులకు వైద్యశిబిరం నిర్వహించారు. దవాఖాన సూపరిండెంట్ ఈశ్వర్, తాసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్, ఎంఈఓ అశ్విన్‌కుమార్ పాల్గొన్నారు.

సంబురాల పేరిట ప్రజలను ఆగం చేస్తున్నరు : మాజీ సర్పంచ్

మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి

ఆలేరురూరల్, డిసెంబర్ 3 : కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే అన్నీ చేశామని ప్రకటించుకుంటూ విజయోత్సవ సంబురాల పేరిట ప్రజలను ఆగం చేస్తున్నదని మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొలనుపాకలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ రేవంత్ సర్కార్ అన్ని రంగాల్లో విఫలమైందని విమర్శించారు. సంక్రాంతికి రైతుభరోసా ఇస్తామని ముందస్తుగా సంబురాలు జరుపుకోవడమేంటో అర్థం కావడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గుర్రాల బాలురాజ్, నాయకులు బైరి కాలేందర్‌గౌడ్, చాడ నాగరాజు, గుర్రాల మహేందర్, కరుణాకర్ తదితరులున్నారు.

అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు

అడ్డగూడూరు, డిసెంబర్ 3 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ కళశాలలో వృక్షశాస్త్రం బోధించడానికి గాను అతిథి ఉపాధ్యాయుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ప్రిన్సిపాల్ విజినాచౌదరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

బాలిక అదృశ్యం

చౌటుప్పల్, డిసెంబర్ 3 : పట్టణంలో మంగళవారం ఓ బాలిక అదృశ్యంది. పోలీసులు తెలిపిన వివరాలు.. పట్టణంలోని మణికంఠ వెంచర్‌లో నివాసముంటున్న బొట్టబత్తుల రవి, మాధవి దంపతుల కుమార్తె హాసిని (17) ముంబైలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతోంది. గత నెల 27న ఇంటికి వచ్చింది. సోమవారం దంపతులు ఇద్దరు చౌటుప్పల్ కాంప్లెక్స్‌లో వారి బట్టల దుకాణానికి వెళ్లి, రాత్రి ఇంటికొచ్చేసరికి హాసిని ఇంట్లో లేదు. చుట్టూ పక్కల, బంధువులు, స్నేహితుల ఇంట్లో వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ మన్మథకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అందుబాటులో వరి విత్తనాలు

చౌటుప్పల్‌రూరల్, డిసెంబర్ 3 : మండల వ్యవసాయ పరపతి సంఘంలో వరి విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని సంఘం చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎరువులు 14.35.14, 28.28.0, 20.20.0.13, పోటాశ్, జింక్, యూరియా అందుబాటులో ఉన్నాయని రైతులు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

'అంజిరెడ్డి మృతి తీరనిలోటు'

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 3 : మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరిరెడ్డి నాయకత్వంలో బీమలింగం కాల్వ కోసం పోరాడిన కమ్యూనిస్టు నాయకుడు ఎడ్ల అంజిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు సీపీఐ కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మండలంలోని లింగరాజ్‌పల్లిలో మంగళవారం జరిగిన అంజిరెడ్డి సంతాపసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశ్, జిల్లా నాయకులు లక్ష్మీనర్సయ్య, ముత్యాలు, బుచ్చిరెడ్డి, చెక్క వెంకటేశ్, మహేశ్, దయాకర్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.

జనవరిలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 2 : మండల కేంద్రంలోని అంగడి ప్రదేశంలో ఏర్పాటు చేయనున్న సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని వచ్చే ఏడాదిలో జనవరి వరకు పూర్తి చేసి ఆవిష్కరిస్తామని గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు బీసు చందర్‌గౌడ్, గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్యగౌడ్ మంగళవారం తెలిపారు. విగ్రహం వద్ద నిర్మించనున్న ప్రహరీ పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. రంగ సత్యనారాయణ, మల్లేశం, నాతి రాజు, చంద్రశేఖర్, స్వామి పాల్గొన్నారు.

విధుల్లో చేరిన పోలీస్ సిబ్బందికి అవగాహన

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 3 : మండల పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఐదుగురు కానిస్టేబుళ్లు అదనంగా విధుల్లో చేరారు. ఎస్ఐ కృష్ణయ్య నూతన కానిస్టేబుళ్లకు వీధుల పట్ల అవగాహన కల్పించారు. వారిలో సాయికృష్ణ, శరత్‌బాబు, రవితేజ, లోకేశ్, విజయ్‌కుమార్ ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 3 : మండలంలోని పల్లెర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమకు రావాల్సిన 5నెలల వేతనాలను చెల్లించాలని కోరుతూ మంగళవారం ఎంపీడీఓ రాములునాయక్‌కు వినతిపత్రం అందించారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు నోముల స్వామి గౌడ్, సిబ్బంది పద్మ, యాదయ్య, శ్రీకాంత్, పాపయ్య, వెంకటయ్య, రామనర్సయ్య తదితరులున్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్ : దివ్యాంగులకు బహుమతులను అందిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బొమ్మలరామారం : దివ్యాంగులకు బహుమతులు ప్రదానం చ